తెలుగు టైమ్స్

# పాఠశాల

Paatasala.Inc., A 503 C (3) Certified, Non Profit Organisation

విద్యా శాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సమర్పించు

# తెలుగు పలుకు

4 సంవత్సరాల తెలుగు బోధన

... ఆన్‌లైన్‌ద్వారా కూడా తెలుగులో శిక్షణ

**Admissions are Open for 2017-18**



'తెలుగు పలుకు' కోర్సును ప్రారంభిస్తున్న
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**Register online today**
**Avail One Month Free Offer**

- ఎన్ఆర్ఐ తెలుగు పిల్లలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల ఇంక్, యుఎస్ఎ అందిస్తున్న అపురూప కానుక
- 5 సంవత్సరాలు నిండిన పిల్లలకు క్లాస్‌రూమ్ మరియు ఆన్‌లైన్ ద్వారా తెలుగు బోధన
- శాస్త్రీయ పద్ధతిలో రూపొందించిన సిలబస్
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన పాఠ్యపుస్తకాలు
- 2వ మరియు 4వ సంవత్సరాంతంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికేట్‌ల ప్రదానం

*Contact us for Paatasala in your city*

ఇప్పుడు తెలుగు నేర్చుకోవడం మరింత సులభం

Contact: info@paatasala.net

**www.paatasala.net**


Partners | National Partner | Technology Partner | Management Partner

FORSYS

TV5 NEWS

### నారా చంద్రబాబు నాయుడు

**ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్**



మన మాతృభాష తెలుగును మన చిన్నారులకు నేర్పించే బాధ్యతను ప్రతి ఎన్నారై తెలుగు కుటుంబం తీసుకోవాలి. ఇంట్లో కూడా తెలుగులోనే మాట్లాడటం ద్వారా వారికి మాతృభాషపై మమకారం కలిగేలా చేయాలి. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూల్ ఎడ్యుకేషన్ వారు 'పాఠశాల' ద్వారా ప్రవేశపెట్టిన తెలుగు పలుకు కోర్స్‌ను ఉపయోగించుకుని ప్రతి ఎన్నారై కుటుంబంలోని చిన్నారులు తెలుగు భాషను నేర్చుకుంటారని ఆశిస్తున్నాను. ఎపి ప్రభుత్వం తయారు చేసిన 'తెలుగు పలుకు కోర్స్'ను నేర్పడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయడం అభినందనీయం. ప్రపంచంలో ఎక్కడైనా నివసిస్తున్న తెలుగు కుటుంబమంతా తమ పిల్లలకు తెలుగు భాషను నేర్చుకునేందుకు పాఠశాల ఆన్‌లైన్ కోర్స్‌ను కూడా ఉపయోగించుకుని మాతృభాష పరిరక్షణలో ముందుండాలని కోరుకుంటున్నాను.

### గంటా శ్రీనివాసరావు

**మానవ వనరుల శాఖ మంత్రి**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో ముందుకు తీసుకువెళ్ళేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకోవడంతో పాటు, విదేశీయులంతా రాష్ట్రంలో అమలవు తున్న విద్యా విధానంపై ఆసక్తి కనబరిచేలా విద్యాప్రమాణాలను మెరుగుపరచడం, అంతర్జాతీయంగా పేరు ప్రతిష్టలు కలిగిన విశ్వవిద్యాలయాలతో కలిసి రాష్ట్ర విద్యార్థులకు చదువు నేర్పించేందుకు వీలుగా ప్రైవేట్ యూనివర్సిటీలను ఆహ్వానిస్తున్నాం. మరోవైపు విదేశాల్లో నివసిస్తున్న తెలుగు కుటుంబాల పిల్లలు తెలుగు నేర్చుకునేందుకు వీలుగా 'తెలుగు పలుకు' కోర్స్‌ను ప్రారంభించారు. అమెరికాలోని తెలుగు చిన్నారులను మాతృభాష తెలుగును నేర్పిస్తున్న 'పాఠశాల' ఈ తెలుగు పలుకు కోర్స్‌ను ఎన్నారై పిల్లలకు నేర్పుతోంది. ప్రతి ఎన్నారై తెలుగు కుటుంబం 'పాఠశాల' ద్వారా తెలుగును నేర్చుకోవాలని కోరుతున్నాను.

### కె. సంధ్యారాణి, IIPS

**కమిషనర్, విద్యాశాఖ**



ఎన్నారై కుటుంబంలోని తెలుగు చిన్నారులు తెలుగు భాషను సులభంగా నేర్చుకోవడానికి వీలుగా పాఠశాల విద్యాశాఖ పరిశోధన చేసి 'తెలుగు పలుకు' కోర్స్‌ను రూపొందించింది. పిల్లలకు తెలుగు భాషను నేర్పించడంతో పాటు వారికి మన సంస్కృతీ సంప్రదాయాలను తెలియజేసేలా పాఠ్యాంశాలను రూపొందించి ఇవ్వడం జరిగింది. 4 సంవత్సరాలుగా పాఠశాల మాతృభాష బోధనలో చేస్తున్న ప్రయోగాలను గమనించి తెలుగు పలుకు కోర్స్‌ను కూడా పాఠశాల ద్వారా ఎన్నారై పిల్లలకు బోధించే ఏర్పాట్లు చేశాము. పిల్లలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మా కోరిక.

### ప్రొ॥ యం.వి. రాజ్యలక్ష్మి

**డైరెక్టర్, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ**



తెలుగు నేలమీద పుట్టి తమ అద్భుత మేథోపాటవాలతో ఖండాంతరాలలో కొలువు దీరిన తెలుగు బిడ్డలు మాతృభాషను మరచి పోకుండా ఎంత ఎత్తుకు ఎదిగినా అమ్మకు బిడ్డల మేనంటూ తాము మాట్లాడుతూ తమ పిల్లలకు కూడా తెలుగు నేర్పాలన్న తపనకు తోడ్పాటుగా ఏర్పడిన 'పాఠశాల' ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి తెలుగు భాషను సరళంగా నేర్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – విద్యాశాఖ– రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ సంస్థ కలిసి పాఠశాల కోసం విద్యాప్రణాళికను, పాఠ్యపుస్తకాలను రూపొందించింది. ఈ పాఠ్య ప్రణాళిక ఎన్నారై చిన్నారులకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నాము.



పాఠశాల బూత్‌లో విద్యాశాఖ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు, కమిషనర్ శ్రీమతి సంధ్యారాణి




విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-పాఠశాల భాగస్వామ్యంతో 'తెలుగు పలుకు' కోర్సును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు

**జయరాం కోమటి**
చైర్మన్, పాఠశాల




నాలుగు సంవత్సరాల క్రితం మేము ఏర్పాటు చేసిన 'పాఠశాల' నేడు దిగ్విజయంగా నడుస్తున్నం దుకు చాలా సంతోషంగా ఉంది. 2016లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల చేస్తున్న మాతృభాష బోధనను మెచ్చుకుంటూ పూర్తిస్థాయిలో విద్యాశాఖకు భాగస్వామ్యంగా ఉండేందుకు అనుమతి ఇచ్చి ప్రోత్సహించింది. విదేశీ తెలుగు పిల్లలకోసం ఎపి విద్యాశాఖ ప్రత్యేకంగా సిలబస్‌ను రూపొందించింది. ఆ సిలబస్‌ను అనుసరించి 'తెలుగు పలుకు' కోర్స్‌ను పాఠశాల బోధిస్తోంది. విద్యార్థులు మరింత సులభంగా తెలుగు భాషను నేర్చుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారి గుర్తింపు కూడా పాఠశాలకు లభించడంతో పాఠశాలను ఎన్నారై పిల్లలకు మరింత చేరువయ్యేలా యాజమాన్యం కృషి చేస్తోంది.

**చెన్నూరి వి సుబ్బారావ్**
సీఈఓ, పాఠశాల



విదేశీ చిన్నారులకు తెలుగు ప్రాథమిక విద్యాబోధన సరళిలోనే మొదటి సారిగా ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో తెలుగు వాచకాలను తయారు చేసి అందించి నప్పుడు పాఠశాలలో చేరిన ఎన్నారై విద్యార్థి అక్షరాన్ని సరిగా పలుకుతున్నారని తల్లితండ్రులు మెచ్చుకోవడం చూసినప్పుడు మా ప్రయత్నం విజయవంతమైందని అనుకున్నాము. పాఠశాలలో చదువుతున్న చిన్నారులు, వారి తల్లితండ్రుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను దృష్టిలో పెట్టుకుని, మరోవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా శాఖ పూర్తి స్థాయిలో విదేశీ చిన్నారుల కోసం ప్రత్యేకంగా లెర్నింగ్-స్పీకింగ్- రీడింగ్-రైటింగ్ (ఎల్ఎస్ఆర్‌డబ్ల్యు) పద్ధతిలో తెలుగు పలుకు కోర్స్‌ను రూపొందించింది. తరగతుల్లో నేర్చుకున్న అక్షరాలు, అభ్యాసాలు, ఇంటివద్ద కూడా శిక్షణ పొందేందుకు వీలుగా మేము ప్రవేశపెట్టిన ఇ-లెర్నింగ్ సౌకర్యం ఉపయోగపడుతుంది.

**ప్రసాద్ గారపాటి**
వైస్ చైర్మన్, పాఠశాల



అమెరికాలో తెలుగు భాషను నేర్చు కోవాలన్న చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వాళ్ళ అవసరాలకు తగ్గట్టుగా, సమయానికి తగ్గట్టుగా వారికి తెలుగు భాషను నేర్పించాలన్న ఉద్దేశ్యంతో 'పాఠశాల' కేంద్రా లను ఏర్పాటు చేస్తున్నాము. ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠశాల బోధనలో మార్పులను తీసుకువచ్చాము. సరికొత్త రూపంలో వచ్చిన పాఠ్య పుస్తకాలు తెలుగును సులభంగా నేర్చుకునేందుకు దోహదపడుతాయని ఆశిస్తున్నాము.

**జె.పి. వేజెళ్ల**
CEO, Forsys



కాలిఫోర్నియాలో ఫోర్సీస్ ఇన్క్ పాఠశాలను భాగస్వామ్యంగా అయినందుకు సంతోషంగా ఉంది. బిజినెస్‌తో పాటు, ఇతర వ్యాపకాల్లో భాగంగా మన చిన్నారు లకు తెలుగు భాషను నేర్పించడంలో 'పాఠశాల'కు సహకరిస్తున్నాము. పాఠశాల ద్వారా నిర్వహించే ఆన్‌లైన్ కోర్స్ శిక్షణతో పాటు, ఆన్‌లైన్ పరీక్షలకు మా కంపెనీ సహకరిస్తోంది. ఇ-లెర్నింగ్ ద్వారా తెలుగు భాషను మరింత సులభంగా నేర్చుకోవాలన్న పాఠశాల తపనకు తగ్గట్టుగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి ఇవ్వడం జరిగింది.

**సతీష్ వేమన**
ప్రెసిడెంట్, తానా



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) లక్ష్యాల్లో తెలుగు భాషను ప్రోత్సహించడం ఒకటి. తెలుగు భాషను మన ఎన్నారై పిల్లలకు నేర్పిస్తున్న 'పాఠశాల'తో కలిసి ఈ లక్ష్యసాధనకు తానా కృషి చేస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గుర్తింపుతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నారై పిల్లలకోసం ఇచ్చిన సిలబస్‌తో తెలుగు భాషను పాఠశాల బోధిస్తోంది. పాఠశాల విస్తరణకు తానా చేయూతనందిస్తోంది. వివిధ ప్రాంతాల్లో తానా నాయకుల సహకారంతో పాఠశాల కేంద్రాలను ఏర్పాటు చేసి చిన్నారులకు విరివిగా వారికి అనువైన ప్రాంతంలో అనువైన వేళల్లో తెలుగు భాషను నేర్పించాలనుకున్నాము. తానా నిర్వహించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాఠశాల చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేసి వారిలోని కళాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయాలని భావిస్తున్నాము.

**బి.ఆర్. నాయుడు**
చైర్మన్, టీవీ 5



ప్రపంచంలోని తెలుగువాళ్ళకు మాతృరాష్ట్రంలోనూ, ప్రపంచం నలుమూ లలా జరుగుతున్న కార్యక్రమా లను అందరికీ తెలియజేయాలన్న సంకల్పంతో ఏర్పడిన టీవీ 5 నాటి నుంచి నేటివరకు ప్రపంచంలోని కోట్లాదిమంది తెలుగు వాళ్ళకు సమాచారసాధనంగా నిలిచి ఉంది. తెలుగు భాషకు కూడా తోడ్పాటును అందించేందుకు వీలుగా సాహిత్య సదస్సులు, కవులతో పరిచయాలు వంటి కార్యక్రమాలను, వివిధ చోట్ల జరిగే సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అందిస్తూ వస్తోంది. అమెరికాలోని ఎన్నారై పిల్లలకు తెలుగు భాషను నేర్పిస్తున్న 'పాఠశాల'కు తోడ్పాటును అందించేందుకు టీవీ 5 ముందుకు వచ్చింది. అందుకు సంతోషంగా ఉంది.




# పాఠశాల ప్రత్యేకతలు

**తెలుగు రాష్ట్రాలలోనే కాక, ఇతర ప్రాంతాలలో, ఇతర దేశాలలో ఉండే తెలుగు చిన్నారులకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ, 4 సంవత్సరాల నుంచి అమెరికాలో 'పాఠశాల' నిర్వహిస్తున్న పాఠశాల సంస్థ సంయుక్తంగా అందిస్తున్న కానుక –4 సంవత్సరాల తెలుగు కోర్స్ 'తెలుగు పలుకు'.**

- 5 సంవత్సరాలు నిండిన పిల్లలు పాఠశాలలో చేరి తెలుగును ఇష్టపడుతూ నేర్చుకునే విధంగా రూపొందించిన కోర్స్ తెలుగు పలుకు.
- పాఠశాల ఇంక్, అమెరికాలో 501 సి (3) certified non profit Organisation, పిల్లలకు సులువుగా ఉండేందుకు పాఠశాల, Forsys.inc అనే టెక్నాలజీ సంస్థతో కూడా భాగస్వామ్యమై సరికొత్త ఆన్‌లైన్ విధానం కూడా ప్రవేశపెట్టింది.
- ప్రభుత్వం, పాఠశాల తయారు చేసిన బోధనా పద్ధతులలో, అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్న ఆన్‌లైన్ విధానం జోడించి ప్రవేశపెట్టిన ఈ కోర్స్‌లో 2వ మరియు 4వ సంవత్సరం ముగింపులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఉత్తీర్ణులైన వారికి ఎపి ప్రభుత్వ సర్టిఫికెట్స్‌ను అందిస్తారు.
- పాఠశాల విద్యార్థులకు, తల్లితండ్రులను, టీచర్లు కూడా ఆన్‌లైన్‌లో రిజిష్టర్ అయి ఆన్‌లైన్ సర్వీస్‌ను పొందటం తప్పనిసరి.
- పాఠశాలకు 'తానా' వంటి జాతీయ సంస్థ, బాటా (BATA), వారధి (VARADHI), టిఫాస్(TFAS) వంటి ప్రాంతీయ సంస్థలు తమ వంతు సహకారాన్ని ఇస్తున్నాయి. ఏ ప్రాంతాల్లోనైనా తెలుగు కమ్యూనిటీకి సేవ చేస్తున్న తెలుగు సంఘం, లేదా తెలుగు గ్రూపు, లేదా తెలుగు వ్యక్తులు పాఠశాలలో భాగస్వామ్యమై తెలుగు కమ్యూనిటీకి సేవ చేయవచ్చు. తెలుగు భాషకి సేవ చేయవచ్చు.
- పాఠశాల ఆధునిక పద్ధతిలో చిన్నారులకు తెలుగు నేర్పుతోంది. సాంప్రదాయ పద్ధతిలో అఆ నుంచి ఱ వరకు అక్షరాలు దిద్దించి, ఆ తరువాత గుణింతాలు, ఆ పైన పదాలు చెప్పే పద్ధతికి స్వస్తి చెప్పి, సరళపదాలు వినిపించి, విన్న పదాలను గుర్తించేలా చేస్తూ భాష నేర్పే పద్ధతిని 'పాఠశాల' ప్రవేశపెట్టింది.
- పాఠశాల ఇతర తెలుగు బోధనా సంస్థకి పోటీ కాదు. పోలిక కాదు అని సవినయంగా మనవి చేస్తున్నాము.
- పాఠశాల ఇచ్చే ఆన్‌లైన్ విధానంలో కూడా చిన్నారులు ఆకర్షణీయంగా ఉన్న ఆటల పోటీలలో పాల్గొని పదాలను, మాటలను సులభంగా నేర్చుకోవచ్చు. ఏ నగరంలో, ఏ ప్రాంతంలోనివాళ్ళు, టీచర్లు పాఠశాల ఆన్‌లైన్ సర్వీసులను ఉపయోగిస్తున్నారన్న విషయాలను పాఠశాల అడ్మినిస్ట్రేషన్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటుంది. అదే సమయంలో ఆన్‌లైన్‌వాడేవారికి అవసరమైన సూచనలను, సలహాలను కూడా అడ్మినిస్ట్రేషన్ టీమ్ ఇస్తుంటుంది.
- పూర్తిస్థాయిలో శాస్త్రీయ, ఆధునిక పద్ధతులలో బోధనా పద్ధతి, ఆకర్షణీయమైన పాఠ్యపుస్తకాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఆన్‌లైన్ సర్వీసులు ఉన్న పాఠశాలలో బోధనా ఫీజు కూడా అందరికీ అందుబాటులోనే ఉంది.

# 2017 పాఠశాల వసంతోత్సవ దృశ్యాలు


బే ఏరియా పాఠశాల

పాఠశాల 4 సంవత్సరాలుగా వసంతోత్సవం (Annual Day) వేడుకలను వివిధ కేంద్రాల్లో ఘనంగా జరుపుకుంటోంది. తెలుగు పండుగలా సాగే ఈ వేడుకలలో పాఠశాల పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనటమే కాకుండా సర్టిఫికెట్స్ తీసుకుని గ్రాడ్యుయేషన్ వాక్ చేసి అందరినీ అలరిస్తారు.


బాల్టిమోర్ పాఠశాల


లాస్ఏంజెల్స్ పాఠశాల


న్యూజెర్సీ పాఠశాల


ఫిలడెల్ఫియా పాఠశాల

# 'తెలుగు పలుకు' సరికొత్త ప్రయోగం




తెలుగు భాష నేర్చుకోవడం అంటే అమ్మ భాష నేర్చుకోవడమే. అది సైన్స్, మ్యాథ్స్, సోషల్ లాగా ఒక సబ్జెక్ట్ కాదు. ఆ ఆలోచనతో మొదలైందే LSRW పద్ధతి. తెలుగు మాటలను, పదేపదే వినడం (Listening) విన్న మాటలను గుర్తుంచుకుని గుర్తుపట్టి తిరిగి అనగలటం (Speaking) తరువాత ఆ అక్షరాలను నేర్చుకుని చదవగలగటం (Reading) చివరగా రాయగలగటం (Writing) ద్వారా భాష నేర్పే పద్ధతిని పాఠసాల ప్రవేశపెట్టింది.

- సాధారణమైన తెలుగు వాచకంలో అ నుంచి ఱ వరకు అక్షరాలు నేర్పిస్తారు. అమ్మ... ఆవు బొమ్మలతో అక్షరాలు నేర్పిస్తారు. కాని తెలుగుపలుకు పాఠ్యపుస్తకంలో దాదాపు 300కుపైగా డిజిటల్ పద్ధతిలో తయారు చేసిన ఆకర్షణీయమైన బొమ్మలు, అభ్యాసాలతో ఆకర్షణీయంగా ఉంటాయి.
- ఈ పాఠ్యపుస్తకంలో ముందుగా తెలుగులో మాట్లాడటం అలవాటు చేస్తారు. ఇల్లు, మార్కెట్ లాంటి చిత్రాలలో టీచర్ పిల్లల చేత మాట్లాడిస్తారన్నమాట. ఆ తరువాత పడవ, పలక లాంటి సరళ పదాలు నేర్పిస్తారు. ఆ పైన ఆ పదాలలో ఉండే ప...డ...వ.. అక్షరాలు నేర్పిస్తారు. ఈ పద్ధతి వలన ఒక పిల్లవాడు అ నుంచి ఱ వరకు అక్షరాలు నేర్చుకునే సమయంలోనే దాదాపు 500 పదాలను కూడా నేర్చుకుంటారు. ఇది శాస్త్రీయంగా, ఆధునికంగా తయారైన బోధనాపద్ధతి.
- పిల్లలకు తెలుగు అర్థమై మాట్లాడేందుకు వీలుగా తొలి సంవత్సరం తెలుగు పలుకు కోర్స్ బోధనలో 50శాతం రాత, 50 శాతం చెప్పడం ఉంటుంది. ఆ నుంచి ఱ వరకు 56 అక్షరాలు నేర్పడం అనేది పాత పద్ధతి. ఆధునిక శాస్త్ర పరిశోధనల ద్వారా తయారైన కొత్త పద్ధతిని పాఠశాల పరిచయం చేస్తోంది. ఎన్నారై ప్రపంచంలో ఇలాంటి ప్రక్రియ ద్వారా తెలుగు అక్షరాలను నేర్పించే పద్ధతిని పాఠశాల తొలిసారిగా అమల్లోకి తెచ్చింది. ఈ కొత్త పద్ధతి ద్వారా పిల్లలకు ముందుగా కొన్ని సరళపదాలను నేర్పి, వాటిని పలకడం, చదవడం చేయిస్తారు.
- తెలుగు పలుకు 4 సంవత్సరాల కోర్సులో తెలుగు పలుకు, తెలుగు అడుగు, తెలుగు పరుగు, తెలుగు వెలుగు ఉంటాయి. 2వ సంవత్సరం, 4వ సంవత్సరం చివరిలో జరిపే పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎపి ప్రభుత్వ సర్టిఫికెట్లను కూడా అందించడం జరుగుతుంది.









# ‘టీఫాస్’ నిర్వహణలో న్యూజెర్సీ పాఠశాల చిత్రాలు















# పాఠశాల ఆన్‌లైన్ విభాగం

పాఠశాల బోధనా పద్ధతిలో ఆన్‌లైన్ సర్వీసులు ఎంతో ప్రాముఖ్యం సంపాదించాయి. పాఠశాల విద్యార్థులు, టీచర్లు తప్పనిసరిగా ఐడీ, పాస్‌వర్డ్‌లతో క్రమం తప్పకుండా పాఠశాల ఆన్‌లైన్ ద్వారా కూడా పాఠాలు నేర్చుకోవచ్చు. నేర్చుకున్న పాఠాలను అడ్రస్ చేయవచ్చు. పరీక్షలు రాయవచ్చు. వారంవారం ఎంత నేర్చుకున్నామో తెలుసుకోవచ్చు. పాఠశాల ఆన్‌లైన్ సర్వీసులు ప్రతి విద్యార్థితోనూ, టీచర్‌తోనూ ప్రత్యక్షంగా సంబంధాలను పెట్టుకుంటాయి. ఆన్‌లైన్‌లో రకరకాల ఆటలు, పోటీలు కూడా ఉంటాయి. అందరికీ పాఠశాల బోధనా పద్ధతులు, విధానాలు తెలియజేయడంకోసం ఒక నెల ఉచిత రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టాము.







## పాఠశాల టీమ్



**సుషుమ్నా రావు**
Author, Director - eLearning
sushumnarao@gmail.com
Hyderabad.



**డా॥ గీతా మాధవి కళా**
Director - Curriculam
kgeetamadhavi@gmail.com
ఫోన్: 408 483 7700
Bay Area-CA.



**ప్రసాద్ మంగిన**
Director - Admin & Logistics
prasad.mangina@gmail.com
ఫోన్: 408 499 6530
Bay Area-CA.



**డా॥ రమేష్ కొండ**
Director - Academics
konda1991@yahoo.com
ఫోన్: 510 565 2495
Bay Area-CA.



**శ్రీధర్ సాతులూరి**
Area Director - South Cal
sridhar.satuloori@hotmail.com
Ph: 714 679 6959



**దేశాయ్ సిద్ధబత్తుల**
Area Director - Maryland
desaigem@gmail.com
Ph: 410 756 0765



**రామ్ వేదాంతమ్**
Area Director - New Jersey
ramv@compugra.com
Ph: 732 543 4655



**నాగరాజు నలజుల**
Area Director - Philadelphia
nnagaraju9@gmail.com
ఫోన్: 973 610 4385

మీ ప్రాంతంలో 'పాఠశాల' ప్రారంభించాలనుకుంటున్నారా..!
మీరు 'పాఠశాల'లో టీచరుగా చేరుదామనుకుంటున్నారా...

subbarow@paatasala.net
**www.paatasala.net**